Regd. No. H. 18.

విడిప్రతి 0–30 పై.

శుక్రవారం 27–2–70

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 – సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి – సంచిక 9

ఫిల్టరు పాయింట్లు
బోరు వెల్సు
పైపులకు స్టాటుపైపు, డ్రిల్లింగు పైపు
కొత్తుకోయుట వగైరా వర్క్ షాపు
పనులకు
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు – నెల్లూరు
ఫోను: 459.

**FOR SALE**
"ATLAS"
Diesel Portable
**Compressor**

Contact:
RAJA INDUSTRIES,
Venkateswarapuram,
North of Pennar Bridge,
NELLORE.

# చిక్కునబడిన నాయుడుగారు

# హైకోర్టు తీర్పుపై రాజీనామా ఇవ్వకపోవచ్చు!

చిక్కులోక చిక్కులోక మంత్రి శ్రీ వెంచురామానాయుడుగారే చిక్కు కున్నారు. ఉన్నవాళ్లందరూ వుండగా, నోరులేని నాయుడుగారే దొరికారు. కాని మంత్రిత్వం అనేది చిన్నవిషయం కాదు; సామాన్యమైన సంగతికూడాకాదు. గురు తరమైన బాధ్యతలతో కూడినది; అత్యు న్నతతో వ్యవహరించవలసినది; పది మందికీ ఆదర్శప్రాయంగా వుండవలసినది. అందు వల్ల వ్యక్తులు ఎటువంటివారైనా, ఆ పద వికి పోయినప్పుడు, పరిణామాలకు–అది మంచికాని, చెడుకాని–సిద్ధంకావలసిన్నదు. అందులో పార్టీలు, గ్రూపులు, వ్యక్తిగత ద్వేషాలు తీవ్రంగావున్న ఈ రోజుల్లో; గోరంతలు కొండంతలయ్యే ఈరోజుల్లో; నీతిగా నిజాయితీగా, జాగ్రత్తగా వ్యవహ రించినా అపవాదులువచ్చే ఈ రోజుల్లో బాధ్యతగల అధికార పదవులలో వుండే వారు అనవరత జాగరూకత వహిస్తేకాని, పరువుగా బయటపడరు.

శ్రీ చెంచురామానాయుడుగారు, అటవీ శాఖామంత్రిగా, తన అధికారాన్ని దుర్వి నియోగం చేశారని హైకోర్టు బాలతీవ్రంగా విమర్శించింది. ప్రజలకు సంబంధించిన ఆస్తిని తన స్వంత ఆస్తిగా మంత్రిగారు పరిగణించారని నిశితంగా విమర్శించారు న్యాయమూర్తులు.

నిజాం పరిపాలనలో ఒక జాగీర్ దారుకు పొట్టియాల్ అనే గ్రామంలో ముప్పాతిక భాగం దత్తంచేయబడింది. జాగీర్లన్నీ రద్దయిన తర్వాత, ఈ జాగీ ర్దార్ భాగంకూడా రద్దయింది. అప్పటి నుండి ఆ జాగీర్దారు ఆ ముప్పాతిక భాగంపై హక్కును సంపాదించు కొనుటకు నానాతిప్పలు పడుతున్నాడు. ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చాడు; ఎంతో ప్రయత్నం చేశాడు. కాని ప్రభుత్వం అనేకపార్లు అతని వాదనను త్రోసివేసింది. జాగీర్దార్ల రద్దు చట్టం ప్రకారం నీ భాగానికి రావలసిన పరిహారాన్ని తీసుకొని నరి పెట్టుకోమని ప్రభుత్వం ఆ జాగీరుదార్ను కోరింది. ప్రభుత్వం ఎన్నిసార్లు తిరస్క రించినా, ఆ జాగీర్దారుమాత్రం వదలిపెట్ట లేదు. ఆఖరుకు చెంచురామానాయుడు గారు ఆతనివలలో ఎట్లో చిక్కుకున్నారు; అంతకుముందు అంతమంది నిరాకరించిన దాన్ని నాయుడుగారు మంజూరు చేశారు; ఆ గ్రామంలో అతనికి హక్కున్నదని చెప్పబడే ముప్పాతికవంతు భాగంలో కలప నరుక్కోడానికి అధికారమిస్తూ 1964 జనవరి 24 తేది ఉత్తరువు చేశాడు. నాయుడుగారి ఉత్తరువును ముఖ్యమంత్రి 1968 ఏప్రెల్ 23 తేది రద్దుచేశారు. దానిపై ఆ జాగీర్దారు ముఖ్యమంత్రి ఉత్త రువును రద్దుచేసి, నాయుడుగారి ఉత్తరు వును నిలపమని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. హైకోర్టు ఈ వ్యవహారా న్నంతా పరిశీలించి, జాగీర్దారు అర్జీనను నిరాకరిస్తూ, నాయుడుగారి ప్రవర్తనపై తీవ్రమైన విమర్శలు చేసింది. ఇదీ ‌కథ

అంతకుముందు నిరాకరింపబడిన అనేక ఉత్తరువులను మంత్రిగారు గమనించక పోవడమేకాక; 60 వేల రూపాయల విలు వకు మించిన భూముల మంజూరు, అన్యా క్రాంతము వగైరా విషయాలను ముఖ్య మంత్రి దృష్టికి, మంత్రివర్గందృష్టికి తీసుక పోవలసిన నిబంధనలనుకూడా విస్మరిం

చారని హైకోర్టు విమర్శించింది. ఈ విషయం గతంలో అనేకపార్లు పరిశీలించ బడి, తిరస్కరింపబడిందని తర్వాత బాధ్యులై ఉన్నత అధికారి స్పష్టంగా వెలిబుచ్చిన అభి ప్రాయాన్ని నిరాకరించేముందు, ఈ విష యాన్ని మంత్రివర్గంముందు పెట్టుటకు మంత్రి నిరాకరించడానికి న్యాయమూర్తులు వెలిబుచ్చారు. మంత్రిగారికి చట్టనిబం ధనలు తెలియవని తాము నమ్మలేకపో తున్నామని న్యాయమూర్తులన్నారు. ముఖ్య మంత్రి సలహాలంలో దర్యాప్తునకొని వుండక పోతే, పరిష్కారమైపోయిన విషయాన్ని తిరగదోడిన అటవీశాఖామంత్రి అసా

—కొరవ 8 వ పేజీలో





'పద్మశ్రీ' బాలకృష్ణారెడ్డి పంటలశ్రీ కూడా అయ్యారు. ఎకరాకు 6 వేల కిలోలు ఐ. ఆర్. 8 పండించి, రాష్ట్రంలో ప్రథముడుగావచ్చి, హైదరాబాదులో వ్యవసాయమంత్రి శ్రీ కాకాణి వెంకటరత్నంగారి నుండి అవార్డును స్వీకరిస్తున్నారు.

**DWARAKA**

Stockists :

**MAFATLAL GROUP MILLS**

WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS

**TRUNK ROAD—NELLORE**

Telephone : 946.

Latest & Moderate Varieties Available.

## పుష్కలమైన పంటలకు

మద్రాసు ఫర్టిలైజర్స్‌వారి

ఎం. ఎఫ్. బ్రాండ్ ఎన్. పి. కె.

15 : 15 : 15
14 : 28 : 14
12 : 24 : 12

**కాంప్లెక్స్ ఎరువులను వాడండి!**

ఎం. ఎఫ్. కాంప్లెక్స్ ఎరువుల గుణ విశేషములు

- కలితీ ఆస్కారములేదు.
- ప్రతి బస్తాలో పైరుకు కావలసిన పోషక పదార్థములన్నియు అధికముగా వుండును.
- ప్రతి పలుకునందు నత్రజని (ఎన్) భాస్వరము (పి) పొటాష్ (కె) సరిఅయిన పాళ్ళలో మిశ్రితమై వుండును.
- పైరుకు కావలసిన ముఖ్యపోషక పదార్థములన్నియు (ఎన్. పి కె.) నూటికి నూరుపాళ్ళు నీటిలో కరిగి పైరుకు అందుబాటులో వుండును.
- ఉపయోగించడం చాలతేలిక - కూలి - రవాణాఖర్చులు తక్కువ.
- పలుకులుగా వున్నందున పొలములో చల్లినప్పుడు గాలికి ఎగిరిపోదు.
- అన్ని పైరులకు అనువైనవి - ఎమ్ ఎఫ్. కాంప్లెక్స్ ఎరువులు.

మీకు కావలసిన ఎం. ఎఫ్. కాంప్లెక్స్ ఎరువులను మీ సమీప మందలి "షా వాలెస్" డీలర్లనుండి పొందండి!

—— వివరములకు ——

కె. శేషారెడ్డి, బి. ఎస్‌సి (ఎజి)
ఫీల్డ్ రెప్రెజెంటేటివ్,
2-1-27, బాలాజీనగర్,
నెల్లూరు-2 (ఎ. పి.)

మద్రాసు ఫెర్టిలైజర్స్ లి.,
రీజనల్ ఆఫీసు,
9-బి, డా. మునిస్వామిరోడ్డు,
మద్రాసు-10.

